నేటి దినపత్రిక **సూర్య**
www.suryaa.com


గురువారం
2 జనవరి
2025
పేజీలు 8

# గుంటూరు పల్నాడు

# ఉపాధికి ఊతం.. మోసానికి చరమగీతం



- పని వేళలు పెంచే అవకాశం
- పేదల జీవితాల్లో వెలుగులు నింపే ఉపాధి హామీ
- కూలీల వేతనం రూ. 300 కు పెంపు
- తనిఖీలకు విజిలెన్స్ అధికారి నియామకం
- పలు కొత్త మార్పులకు శ్రీకారం



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి ప్రభుత్వం సరికొత్తసొబగులద్దు తున్నారు. చాలీచాలని జీతం.. కొత్త మార్గదర్శకాలు, నిబంధనల వల్ల ఇప్పటివరకు ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న మస్టర్ల మోసానికి ఇక అడ్డుకట్ట పడనుంది. ఈ మేరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పలు మార్పులు చేశారు వీటిని తక్షణమే అమల్లోకి తీసుకొచ్చేందుకు సర్కార్ నిర్ణయం తీసుకుంది. దీనివల్ల ఉపాధి హామీ కూలీలకు ప్రయోజనం దక్కనుంది. తాజాకా కూలీల వేతనాన్ని లకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఉపాధి కూలీల వేతనం రూ. రూ.300కు పెంచి పథకానికి కొత్త సొబగులు దిద్దుతున్నారు. దీంతో ఉపాధి కూలీల్లో ఆనందం వ్యక్తమవుతోంది.. ఉపాధి హామీ పనులను ఏపీ డి, ఎంపీడీవోలు తనిఖీ చేసి ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేయాలి. తనిఖీల్లో తేడాలు ఉన్నట్లు తెలితే చర్యలు తీసుకుంటామని కూడా ప్రభుత్వం హెచ్చరించింది. ఇకనుంచి కూలీల వేతనాలకు రసీదులు కూడా ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. దీనికి తగ్గట్లు పని వేళలు కూడా పెంచుతామని అధికారులు ఇప్పటికే ప్రకటించారు...

– గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

ఉపాధి హామీ పథకాన్ని మరింత బలోపేతం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో జిల్లావ్యాప్తంగా కూలీలకు సగటున గరిష్ఠ వేతనం రూ.272 చెల్లిస్తుండగా, ఇప్పుడు దీన్ని రూ.300కి పెంచింది. పని వేళల్లో సైతం మార్పులు చేసి గిట్టుబాటు వేతనం లభించేలా ప్రణాళిక రూపొందించింది. ఈ విభాగానికి డ్వామాలో కీలకంగా ఉండే జిల్లా విజిలెన్స్ అధికారిని నియమించింది. ఉపాధి హామీ పథకంలో కూలీలు ప్రస్తుతం నాలుగు గంటలు పాటు పనిచేస్తున్నారు. తద్వారా వారికి వేతనం రూ.200 వరకు లభిస్తోంది. ఈ పని గంటలను అదనంగా మరో గంట పెంచేలా చూడాలని ప్రభుత్వం సూచించింది. ఎంపీడీవోలు, ఏపీడీలు, ఏపీవోలు నిత్యం మస్టర్లు తనిఖీ చేయాల్సి ఉంటుంది. ఈ విధమైన చర్యలతో సగటున కూలీలకు రూ.300 వేతనం లభిస్తుందని అధికారులు భావిస్తున్నారు. ఈ మొత్తం అందాలంటే ఏయే పనులకు ఎంత సమయం పనిచేయాల్సి ఉంటుందనే అంశాలపై జిల్లాస్థాయిలో ఏర్పాటు చేసిన వేతన పర్యవేక్షణ విభాగం పరిశీలిస్తుంది.

**నిబంధనలు ఇలా..**

ఉపాధి కూలీలు కనీస వేతనం రూ.300 పొందేందుకు కొన్ని మార్గదర్శకాలను రూపొందించారు. ఇందులో భాగంగా ముందస్తుగా అంచనాలు తయారు చేయాలి. నేల స్వభావం కూలీలు పనిచేయడానికి అనువుగా ఉండేలా గుర్తించాలి. ప్రధానంగా పనుల గుర్తింపు, పని ప్రదేశాలకు అనుగుణంగా చేపట్టాలి. పనివేళల్లో మార్పులు చేయాలి. ఏపీడీ, ఎంపీడీవోలు మస్టర్లు తనిఖీ చేయాలి. సాంకేతిక సహాయకులు నిత్యం పర్యవేక్షించాలి. కూలీలు చేసే పనివేళలు, కొలతలు పారదర్శకంగా లెక్కించాలి. వేతనాల రశీదులు కచ్చితంగా ఇవ్వాలి.

**అక్రమాలకూ చెక్..**

ఉపాధి పనుల మస్టర్లలో అక్రమాలకు అడ్డుకట్ట వేయనున్నారు. జిల్లాలో ఈ బాగోతం పెద్దఎత్తున నడుస్తోంది. కూలీలు ఉపాధి పనులకు రాకపోయినా..వచ్చినట్లుగా కొందరు సిబ్బంది మస్టర్లు వేసి వేతనాలను స్వాహా చేస్తున్నారు. బోగస్ మస్టర్లలో క్షేత్ర, సాంకేతిక సహాయకులు, ఏపీవో, ఎంపీడీవో వరకు మామూళ్లు దండుకుంటున్నారన్న ఆరోపణలు న్నాయి. దీనికిక చరమగీతం పాడనున్నారు.

**కూలీలకుఎంతో మేలు**

జాబ్‌కార్డు కలిగి ఉండి పని చేసిన కూలీలందరికీ దినసరి వేతనం రూ.300 అందేలా చూస్తాం. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఉపాధి పనివేళలు పెంచాల్సి ఉంది. వేతనం పెంపుపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు.

# ప్రజా అభ్యున్నతికి నేటి దినపత్రిక సూర్య కృషి

## క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యేలు నసీర్, అరవింద బాబు





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని “నేటి దినపత్రిక సూర్య” 2025 న్యూ ఇయర్ కేలండర్ ను గుంటూరు జిల్లాలో గుంటూరు తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు నసీర్ అహ్మద్, పల్నాడు జిల్లాలో నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద బాబు లు బుధవారం ఆయా పార్టీ కార్యాలయాల్లో ఆవిష్కరించారు. ఎన్‌డిపి సూర్య దినపత్రిక యాజమాన్యానికి, ఉమ్మడి గుంటూరు జిల్లా పాత్రికేయ బృందానికి నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. నిష్పక్షపాతంగా వార్తలు ప్రచురిస్తూ, సమాజంలో నెలకొన్న సమస్యలను నిత్యం ప్రజల్లోకి తీసుకు వెళుతూ, ప్రజా అభ్యున్నతే ధ్యేయంగా నేటి దినపత్రిక సూర్య కృషి కృషి చేస్తోందని వారు కొనియాడారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, నేటి దినపత్రిక సూర్య ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో పిజబాలు (చిన కొండయ్య) జిల్లా ఇంచార్జ్ జి.శ్రీనివాసరావు, స్టాఫ్ రిపోర్టర్ దావూర్య నాయక్, నాగరాజు, నరసరావుపేట ఆర్సి ఇంచార్జ్ జి.హిరన్మాయి (కన్నల్) తదితరులు పాల్గొన్నారు.



## సీఎం చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

**గుంటూరు, మేజర్ న్యూస్ :** నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం ఉండవల్లి లోని ముఖ్యమంత్రి నివాసంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి , జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ , సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ , తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా , జీయంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసిన కలెక్టర్, కమిషనర్




**గుంటూరు, మేజర్ న్యూస్ :** నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. విజయానంద్ ని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ , సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ , తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా , జీయంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలసి మొక్కలు అందించి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.

# చంద్రబాబును నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పెమ్మసాని

### న్యూ ఇయర్ విషెస్ అందజేసిన కేంద్రమంత్రి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ బుధవారం కలిశారు. మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రిని కలుసుకుని పెమ్మసాని నూతన సంవత్సర శు భాకాంక్షలను ఈ సందర్భంగా అందజేశారు. బాబుకి ముందుగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అమరావతి, రాష్ట్ర అభివృద్ధిని కూటమి ప్రభుత్వం సాధించి తీరుతుందని ఈ సందర్భంగా పెమ్మసాని తెలియజేశారు. ఎమ్మెల్యేలు మహమ్మద్ నసిర్ అహ్మద్, గల్లా మాధవి, బూర్ల రామాంజనేయులు, తెనాలి శ్రావణ్ కుమార్ కూడా కలిసి వెళ్లారు.

# సీఎం హామీ ఇచ్చారు.. కలెక్టర్ అమలు చేశారు

### ఉల్లంగుల ఏడుకొండలుకు ఎయిర్ కంప్రెషర్ అందజేసిన జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు



**నరసరావు పేట, మేజర్ న్యూస్ :** యల్లమంద గ్రామ వాస్తవ్యులు ఉల్లంగుల ఏడుకొండలు కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకుంటామని, వ్యాపారం చేసుకునేందుకు సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు వెంటనే అమలు చేశారు. బుధవారం ఉదయం ఏడుకొండలు ఇంటిని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు సందర్శించి ఎయిర్ కంప్రెషర్ ను అందజేశారు. మంగళవారం ఉదయం ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో ఉల్లంగుల ఏడుకొండలుకు ఇంటివద్దే పింఛను అందజేసి, వారి కుటుంబ సభ్యులకు స్వయంగా కాఫీ తయారు చేసి మరీ ఇవ్వడం జరిగింది. ఆ సందర్భంగా ఏడుకొండలు కుటుంబ పరిస్థితులపై ఆరా తీసి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. బీసీ కార్పొరేషన్ ద్వారా రూ.5 లక్షల చెక్కును ప్రజా వేదిక వద్దే ముఖ్యమంత్రి చేతుల మీదుగా అప్పటికప్పుడే అందజేశారు. ముఖ్యమంత్రి రాకతో తమ ఇంటికి వెలుగొచ్చిందని, హామీలు అమలు చేసి ఆ వెలుగు కలకాలం నిలిచేలా చేశారని ఏడుకొండలు కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నరసరావు పేట ఆర్డీవో మధులత, తహశీల్దార్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధికారులు




**గుంటూరు, మేజర్ న్యూస్ :** నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం కలక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ ని సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గంగరాజు, జెడ్ పి సిఈ ఓ జ్యోతిబసు, డిఆర్ఓ షేక్.ఖజావలి, ఆర్డిఓ కే.శ్రీనివాస రావు, యంటీయంసీ కమిషనర్ అలీం బాష మర్యాద పూర్వకంగా కలసి శు భాకాంక్షలు తెలియజేశారు. డి యం అండ్ హెచ్ ఓ డా. విజయలక్ష్మీ, డిఎస్ఓ కోమలి పద్మ, డిఈఓ శైలజ, ఏ.పి యంఐపి వజ్రశ్రీ, బీసీ కార్పొరేషన్ ఈడి దుర్గాబాయి, డిప్యూటీ కమిషనర్ లేబర్ గాయత్రీ దేవి , ఏడి మార్కెటింగ్ రాజబాబు, డిడి ఐ అండ్ పీఆర్ అబ్దుల్ రఫీక్, డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ అధికారి వీరాచారి, డీడీ గ్రౌండ్ వాటర్ వందనం, డీడీ మైన్స్ డి. శ్రీ వెంకట సాయి, డియం డబ్ల్యూ ఓ షేక్. మహబూబ్ షరీఫ్, ఉప రవాణా కమిషనర్ కే. సీతారామిరెడ్డి, ఏడి మత్స్య శాఖ గాలిదేముడు, ఉద్యాన శాఖ డీడీ బి. రవీంద్ర, ఆరోగ్య శ్రీ జిల్లా కో ఆర్డినేటర్ విజయ్ ప్రకాష్ తదితర శాఖల జిల్లా అధికారులు, కలక్టరేట్ సిబ్బంది కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# నరసరావుపేటలో ఎంపీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పలువురు నేతలు




**నరసరావుపేట, మేజర్ న్యూస్**

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పల్నాడు జిల్లాలోని నరసరావుపేట పట్టణంలోని నరసరావుపేట ఎంపీ లావు కార్యాలయంలో పలువురు పల్నాడు జిల్లాలోని తెదేపా, జనసేన, బిజెపి ఇతర కూటమి నాయకులు కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఈ ఏడాది దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ పవన్ కళ్యాణ్ , బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆధ్వర్యంలో మంచి పాలన సాగుతుందని ఎంపీ ఆకాంక్షించారు. జిల్లా ప్రజలకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

# జనసేన పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు




**గుంటూరు, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ గుంటూరు జిల్లా పార్టీ కార్యాలయంలో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాసరావు పాల్గొన్నారు. .. ఈ కార్యక్రమానికి జిల్లా నాయకులు,కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొని నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలువురు నేతలు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి శుభాకాంక్షలు తెలిపారు.

# కార్మికుల సహకారం మరువలేనిది : కాటూరి వెంకటేశ్వరరావు

**తెనాలి, మేజర్ న్యూస్ :** శిల్పకళ ద్వారా తెనాలి ఖ్యాతిని ఖండాంతరాలకు తీసుకువెళ్లేందుకు విశేష కృషి చేస్తున్నామని ఇందుకు తమ కఠోరమైన శ్రమ ద్వారా తోడ్పాటునిస్తున్న కార్మికుల సహకారం మరువలేనిదని సూర్య శిల్ప శాల వ్యవస్థాపకులు కాటూరి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. పట్టణంలోని సూర్యా శిల్పశాల ప్రాంగణంలో బుధవారం గురు సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. గత మూడు దశాబ్దాలుగా సూర్య శిల్ప శాలలో విధులు నిర్వహిస్తూ న్న సిబ్బంది, నూతన సంవత్సర ప్రారంభ సమయంలో గురు సత్కార కార్యక్రమాన్ని నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఈ క్రమంలో శిల్ప శాలలో పనిచేసే కార్మికులు కాటూరి వెంకటేశ్వరరావు దంపతులను సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శిల్పి కాటూరి మాట్లాడుతూ ఇప్పటివరకు తనుకు వెన్నంటి ఉండి సహకరిస్తున్న కార్మికులు నూతన సంవత్సరంలొ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాటూరి రవిచంద్ర, హర్ష, తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# కటకటాల్లోకి ఘరానా మోసగాళ్ళు

- ఫిలిప్పీన్స్‌లో మెడికల్ సీట్లు ఇప్పిస్తామని ఘరానా మోసం
- మోసం చేసిన రైట్ ఛాయిస్ జెఎస్ ప్రొఫెషనల్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ప్రై. లిమిటెడ్ కన్సల్టెన్సీ సంస్థ
- సంస్థకు చెందిన 7 మందిపై కేసు - ముగ్గురు వ్యక్తులను అరెస్టు
- వట్టిచెరుకూరు పోలీసులని అభినందించిన ఎస్పీ
- నకిలీ కన్సల్టెన్సీల పట్ల జాగ్రత్త వహించాలని పోలీసులు సూచన



**గుంటూరు క్రైమ్, మేజర్ న్యూస్**

ఫిలిప్స్ సీన్స్ దేశంలో మెడికల్ సీట్లు ఇప్పిస్తామని విద్యార్థులను మోసం చేసిన ఒక కన్సల్టెన్సీ నిర్వాహకులను గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు వట్టిచెరుగురు పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘరానా మోసంలో ఏడుగురు నిందితులపై కేసు నమోదు చేసి ముగ్గురిని వట్టి చెరుకూరు పోలీసులు నిఘా వేసి పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను బుధవారం గుంటూరు సౌత్ డిఎస్పి మల్లికార్జున రావు, వట్టిచెరుకూరు సి ఐ రాములు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు సౌత్ డిఎస్పి కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముద్దాయిల అరెస్టుకు సంబంధించిన వివరాలను సౌత్ డిఎస్పి శ్రీ మల్లికార్జున రావు వట్టిచెరుకూరు సిఐ రామ నాయక్ వెల్లడించారు. పల్నాడు జిల్లా గురజాలకు చెందిన శీలంనేని.శ్రీనివాసరావు అనే వ్యక్తి తన కుమారుడు అయిన అనిల్ కుమార్ ని మెడిసిన్ చదివించాలని భావించారు. (ఎంబీబీఎస్) ఇందుకోసం ఒక కన్సల్టెంట్స్‌ని సంప్రదించే క్రమంలో గుంటూరు పట్టణంలోని అరండల్ పేట 6/2, లో గల రైట్ ఛాయిస్ జె ఎస్ ప్రొఫెషనల్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఫౌండర్, డైరెక్టర్ కన్నా రవితేజ అనే వ్యక్తికి సమర్ధించారు. అతను, ఫిలిప్పీన్స్ లోని పర్పెట్యువల్ హెల్ప్ లో మెడికల్ కాలేజీలో సీటు ఇప్పిస్తామని నమ్మ బలికారు. ఇప్పటికే తమ సంస్థ ద్వారా చాలా మంది విద్యార్దులను ఉన్నత చదువుల కోసం పంపించామని చెప్పారు. హైదరాబాద్ లో కూడా తమకు బ్రాంచి ఉందని, అక్కడ లోహిత రవి కుమార్ అను వారు పనిచేస్తున్నారని, స్టూడెంట్ వీసా దగ్గర నుండి కాలేజీలో, హాస్టల్ లో చేర్పించడం వరకు మొత్తం వారే చూసుకుంటామని చెప్పి నమ్మించారు. బాధితుడి వద్ద నుండి సుమారు రూ.21,59,000/- నగదును, శీలం నేని శ్రీనివాసరావు వద్ద నుంచి తీసుకున్నారు. అయితే ఈ నగదును కాలేజీలో కట్టకుండా బాధితులను మోసం చేశారు. దీనికి తోడు, కాలేజీలో నగదు కట్టమని అడిగినందుకు లోహిత రవికుమార్ ని భయబ్రాంతులకు గురి చేస్తున్నారని బాధితుడు శీలం.శ్రీనివాసరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వట్టిచెరుకూరు పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. పోలీస్ ల దర్యాప్తులో మొత్తం 7 మంది ముద్దాయిలు ఈ మోసానికి పాల్పడ్డారని తేల్చారు. వారి వివరాలను కూడా పోలీసులు వెల్లడించారు. ముట్లూరు గ్రామానికి చెందిన కన్నా. బాల రవితేజ, కన్నా. బాల శౌరయ్య, ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం జగన్నాథ పురానికి చెందిన. పెరమల.పల్లి లోహిత, పార.రవి కుమార్, మురుపాల గీతికా, నారాయణ పవన్ కళ్యాణ్, పొలిమేర శివ. ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ముట్లూరు గ్రామంలో కన్న. బాల రవితేజ, కన్నా. బాల సౌరయ్య, పారా రవికుమార్ అనే ముగ్గురిని వట్టిచేరుకూరు పోలీసు వారు అరెస్ట్ చేయడం జరిగినది. ఈ కేసులో మిగిలిన నలుగురు నిందితులు అయిన పెరమలపల్లి లోహిత (హైదరాబాద్ బ్రాంచ్ నందు కార్యకలాపాలు నిర్వహిస్తూ ఫిలిప్పీన్స్ దేశం వెళ్లి వస్తూ ఉంటుంది), అదేవిధంగా ఫిలిప్పీన్స్ లో ఉంటున్న మురుపాల. గీతిక నారాయణ.పవన్ కళ్యాణ్, పొలిమేర.శివ అనే వారి మీద కూడా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా డిఎస్పి గారు తెలిపారు. నిందితులు బాధితుల వద్ద నుండి ఫీజుల కోసం నగదును కట్టించుకుని, సదరు కాలేజీల వారికి కట్టకుండా వారి సొంతానికి వాడుకుంటూ, విద్యార్దుల యొక్క పాస్ పోర్ట్ మరియు వీసాలను వీరివద్దనే ఉంచుకొని, కాలేజి ఫీజులు కట్టమని అడిగిన విద్యార్దులపై తప్పుడు కేసులు పెడతామని పిల్లల తల్లిదండ్రులను నిందితులు బెదిరిస్తూ భయబ్రాంతులకు గురి చేస్తున్నారని మా దర్యాప్తులో తెలినదని డిఎస్పీ తెలిపారు. కావున ఉన్నత చదువుల నిమిత్తం విదేశాలకు వెళ్లాలనుకునే విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు నకిలీ కన్సల్టెన్సీల బారినపడి మోసపోరాదని, ఒకటికి రెండుసార్లు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని, ఎవరైనా ఎటువంటి బెదిరింపులకు పాల్పడిన వెంటనే పోలీసు వారిని సంప్రదించాలని డిఎస్పీ గారు సూచించారు. నిందితులు కన్సల్టెన్సీ సంస్థ నందు ఉపయోగించిన ఒక లాప్టాప్, మూడు సెల్ ఫోన్లు, ఒక పాస్‌పోర్ట్‌ను పోలీస్ వారు సీజ్ చేయడం జరిగినది. నిందితులను అరెస్టు చేయడంలో కృషిచేసిన వట్టి చెరుకూరి సిఐ రామానాయక్ గారిని, హెడ్ కానిస్టేబుల్ %దీ%. శ్రీనివాసరావు, కానిస్టేబుళ్లు శేఖర్, ప్రకాష్ బాబు,ప్రసాద్, పోతురాజులను డిఎస్పీ గారు అభినందించారు.

# కార్యకర్తలకు అండగా ఉంటా - ఎమ్మెల్యే జూలకంటి

- పార్టీ కష్టకాలంలో అండగా నిలిచిన కార్యకర్తలను మర్చిపోను.
- కార్యకర్తలు సంయమనం పాటించండి.. సమయం చాలా ఉంది
- కార్యకర్తలే తెలుగుదేశం పార్టీ బలం.
- నూతన సంవత్సర వేడుకల్లో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కీలక వ్యాఖ్యలు



**మాచర్ల, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా, మాచర్ల పట్టణంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కష్ట కాలంలో పార్టీకి అండగా నిలిచి అధికారంలోకి తీసుకువచ్చేం దుకు కష్టపడ్డ ప్రతి ఒక్క కార్యకర్తకు న్యాయం చేస్తానని.. కొంత సంయమనం పాటించాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కోరారు. బుధవారం మాచర్ల పట్టణంలో వివిఎన్ గార్డెన్స్ నందు నూతన సంవత్సర వేడుకలు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలతో కలసి జరుపుకున్నారు. అదేవిధంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అయినప్పటికీ నియోజకవర్గంలో చాలా అభివృద్ధి పనులు చేసుకున్నామని చేసుకోవాల్సిన పనులు చాలా ఉన్నవని ఆయన అన్నారు. గడచిన ఆరు నెలల కాలంలో సాధ్యమైనంత మేర కార్యకర్తలకు న్యాయం చేశానని ఇంకా చాలామందికి న్యాయం చేయాల్సి ఉందని అన్నారు. సమయం మించి పోలేదని ఇంకా చాలా సమయం ఉందని అవకాశాలు వచ్చిందే తడువుగా కష్టపడ్డ ప్రతి ఒక్కరికి తగిన ప్రతిఫలం చూపిస్తానని అధైర్య పడవద్దని కోరారు. కార్యకర్తల అంచనాలు చాలా ఉన్నవి అని వారి అంచనాలకు అనుగుణంగా అవకాశాలు రావడం లేదని అవకాశాలు వచ్చినప్పుడు తాను వారికి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. తెలుగుదేశం జనసేన భారతీయ జనతా పార్టీ నాయకులకు కార్యకర్తలకు మరియు మాచర్ల నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు శ్రీశైలం రోడ్డు లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీలో తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు నియోజకవర్గ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు.. జనవరి 2 నుంచి బుకింగ్

### గుంటూరు, మిర్యాలగూడ విధిగా రైళ్ల రాకపోకలు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



సంక్రాంతి పండుగ రద్దీ దృష్ట్యా ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్ల.ను ఏర్పాటు చేసింది. సంక్రాంతి పండుగకు హైదరాబాద్ నుంచి కాకినాడ వెళ్లాలనుకొనేవారికి గుడ్‌న్యూస్. పండగ రద్దీ దృష్ట్యా దక్షిణ మధ్య రైల్వే ఆరు ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేసింది. కాచిగూడ –కాకినాడ టౌన్‌బీ హైదరాబాద్– కాకినాడ టౌన్ మధ్య ప్రత్యేక సర్వీసులను నడపనున్నట్లు ప్రకటించింది. ఈ ప్రత్యేక రైళ్లు జనవరి 9, 10, 11, 12 తేదీల్లో రాకపోకలు సాగించనున్నాయి. ఈ రైళ్లకు టికెట్ రిజర్వేషన్ల బుకింగ్ సదుపాయం జనవరి 2వ తేదీ ఉదయం 8గంటల నుంచి అందుబాటులో ఉంటుందని దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో ఎ.శ్రీధర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ రైళ్లలో సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీ, స్లీపర్, జనరల్ బోగీలు ఉంటాయని పేర్కొన్నారు. కాచిగూడ – కాకినాడ టౌన్ రైలు (07653) జనవరి 9, 11 తేదీల్లో రాత్రి 8.30గంటలకు కాచిగూడలో బయల్దేరి మరుసటి రోజు ఉదయం 8గంటలకు కాకినాడ పట్టణానికి చేరుకోనుంది. అలాగే, కాకినాడ టౌన్ –కాచిగూడ రైలు (07654) ఈ నెల 10, 12 తేదీల్లో కాకినాడలో సాయంత్రం 5.10గంటలకు బయల్దేరి మరుసటి రోజు ఉదయాన్నే 4.30గంటలకు కాచిగూడకు చేరుకోనుంది. ఈ రైళ్లు మల్కాజ్‌గిరి, చర్లపల్లి, నల్గొండ, మిర్యాలగూడ, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట స్టేషన్లలో ఆగనున్నాయి. అలాగే, హైదరాబాద్ –కాకినాడ పట్టణం రైలు (07023) జనవరి 10వ తేదీన సాయంత్రం 6.30గంటలకు హైదరాబాద్‌లో బయల్దేరి మరుసటి రోజు ఉదయం 7.10 గంటలకు కాకినాడ చేరుకుంటుంది. తిరుగు పయనంలో ఈ రైలు (07024) జనవరి 11వ తేదీన రాత్రి 8గంటలకు కాకినాడలో బయల్దేరి మరుసటి రోజు ఉదయం 8.30గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. ఈ రైలు సికింద్రాబాద్, నల్గొండ, మిర్యాలగూడ, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన్, తణుకు, నిడదవోలు, రాజమండ్రి, అనపర్తి, సామర్లకోట స్టేషన్ల మీదుగా రాకపోకలు కొనసాగించనున్నాయి.

## నూతన సంవత్సర సందర్భంగా వితంతువులకు వృద్ధులకు చీరలు పంపిణీ : డాక్టర్ అశోక్ కుమార్



**మాచవరం, మేజర్ న్యూస్ :** నూతన సంవత్సరం సందర్భంగా చింతల పూడి చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ చేతుల మీదుగా వృద్ధులకు, వితంతువులకు చీరలు పంపిణీ జరిగింది. మాచవరం జీసస్ గాస్పల్ అసోసియేషన్ మాచవ రంలో జీసస్ గాస్పెల్ అసోసియేషన్ చర్చిలో పాస్టర్ పేరం సుందర్ రావు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాచవరం సర్పంచ్ రాగిడి నరేష్ మాచవరం వైఎస్ఆర్సిపి నాయకులు అంబటి కోటయ్య, వంకాయల రమేష్ మాబు బ్రదర్స్ నల్లమేకల గోపి, రాగిడి శేషు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గళ్ళా మాధవికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అధికారులు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎన్డీయే కూటమి నాయకులు కార్యకర్తలు,వివిధ శాఖల అధికారులు ఎమ్మెల్యే గళ్ళా మాధవికి శుభాకాంక్షలు తెలిపారు. కొంతమంది పెన్నులు, పుస్తకాలు తీసుకొని రావటం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. పేదలకు ఉపయోగపడే విధంగా మన కష్టార్జితాన్ని ఉపయోగించాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రజలు, రైతులు, యువత, అన్ని వర్గాల ప్రజలు నూతన సంవత్సరంలో సంతోషంగా ఉండాలని, రాష్ట్రం ప్రగతి పథంలో నడిచి, ప్రజలకు అంతా మంచి జరగాలని కోరారు.అనంతరం ఎమ్మెల్యే నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.

## ఉన్నత విద్య మండలి చైర్మన్ తో వర్సిటీ అధికారులు భేటీ

ఏ ఎన్ యు/ పెదకాకాని మేజర్ న్యూస్ :-



ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య కే. మధుమూర్తిని ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం ఇన్చార్జి వీసి ఆచార్య కే. గంగాధర రావు, ఇన్చార్జి రెక్టర్ ఆచార్య కె. రత్న షీలా మణి, ఇన్చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం లు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఉన్నత విద్యా మండలి చైర్మన్గా నియమితులైన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వర్సిటీ అభివృద్ధిపై వర్సిటీ లో జరుగుతున్న విద్యా విషయక, పరిశోధన అంశాలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. చైర్మన్ గా విశ్వవిద్యాలయాల అభివృద్ధిలో మీ దూరదృష్టి ఎంతో కీలకంగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం ఆచార్య మధు మూర్తి స్పందిస్తూ రాష్ట్రంలో ఉన్నత విద్య బలోపేతానికి ప్రతి ఒక్క విశ్వవిద్యాలయం తమ వంతు కృషి చేయాలని అందులో భాగంగా అన్ని విశ్వవిద్యాలయాలను మెరుగైన స్థానంలో నిలిపేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు తద్వారా ఉన్నత విద్య అభ్యసించే వారి సంఖ్యను పెంచి వారికి ఉన్నత ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా, రాష్ట్ర అభివృద్ధితో పాటు దేశాభివృద్ధికి తగు సలహాలు సూచనలు వచ్చే విధంగా వినూత్న ఆలోచనలను పరిగణలోకి తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. తద్వారా రాష్ట్ర విశ్వవిద్యాలయాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయి ర్యాంకులు పొందేందుకు నిరంతరం అందరం శ్రమించాలని సూచించారు.

## మంత్రి నాదెండ్లకు నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ

**తెనాలి, మేజర్ న్యూస్**



విజయవాడ, గుంటూరు నగరాలకు దీటుగా తెనాలి నియోజవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. నూతన సంవత్సర వేడుకలను ఆయన తెనాలి క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ, గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, జాయింట్ కలెక్టర్ భార్గవ్ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహ, పౌర సరఫరా శాఖ అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు, జనసేన కార్యకర్తలు, ప్రజలు మంత్రి మనోహర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు పూల మొక్కలు, పుష్పగుచ్ఛాలు అందజేసి మంత్రి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరం అందరికీ శాంతి, సుఖ సంతోషాలను తీసుకురావాలని ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలుతో పాటు అభివృద్ధి జరుగుతున్న అన్నారు. ప్రజలతో కలిసి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు సన్నద్ధంగా ఉన్నామన్నారు.

## పారిశుధ్య కార్మికుల సేవలు వెళ్లకట్టలేనివి

▶▶ నూతన సంవత్సర వేడుకల్లో జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి



**గుంటూరు, మేజర్ న్యూస్ :**

సూర్యుడు రాక ముందే విధుల్లోకి చేరి ప్రజలు విసర్జించిన మల మూత్రాలను , చెత్త చెదారాన్ని శుభ్రం చేసి, నిద్ర లేచేలోపు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందిస్తున్న పారిశుధ్య కార్మికుల ఋణం తీర్చుకోలేనిదని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. బుధవారం నూతన సంవత్సరం సందర్భంగా నగరంలో జరిగిన వేడుకల్లో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికులు, కూటమి నేతలు ఆయనకు శుభాకాంక్షలు అందచేసి ఘనంగా సన్మానించారు. తొలుత శ్రీనివాసరావుతోటలో పారిశుధ్య కార్మికులతో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. పీర్లచావిడి సెంటర్ , సంపత్ నగర్, నల్ల చెరువు ప్రాంతాల్లో వేడుకలకు హాజరై కేక్ కట్ చేసి ప్రజలకు శుభాకాంక్షలు అందచేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు చేసేటువంటి పనులను ఎవరూ చేయలేరని కొనియాడారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించిన త్యాగధనులంటూ వారిని కొనియాడారు. ప్రత్యక్ష దైవాలుగా పారిశుధ్య కార్మికులు నిలుస్తారని వారికి సమాజం ఎప్పటికీ కృతజ్ఞతగానే ఉంటుందని అయన పేర్కొన్నారు. ఐదేళ్ళ వైసీపీ నియంత పాలన తరువాత ప్రజలు సంతోషంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్నార్నారు. మోదీ ఆశీస్సులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధిగా ముందుకు సాగుతుందని ఆళ్ళ హరి ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి ఉప్పు రత్తయ్య, రెల్లి యువ నేత సోమి ఉదయ్ కుమార్,కార్మిక సంఘ నేత సోమి శంకరావు, బందారు రవీంద్ర, మెహబూబ్ బాషా, సుబ్బారావు, రెల్లి నరసింహ, కోలా అంజి, ఇల్లా చిరంజీవి, బియ్యం శ్రీను, యర్ర శ్రీను, స్టూడియో బాలాజీ, హఫీజ్, సాంబశివరావు నాయుడు, శానిటరీ ఇన్స్పెక్టర్ సాంబయ్య సచివాలయ సిబ్బంది సునీల , లక్ష్మి, దివ్య తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సంబరాలను జయప్రదం చేయాలి..

**దుగ్గిరాల ,మేజర్ న్యూస్**



సంక్రాంతి సంబరాల బ్రోచర్ను విడుదల చేస్తున్న అధికారులు అనధికారులు

దుగ్గిరాల వన్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యా, వైద్య, సామాజిక అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణతో పాటు మన సంస్కృతి సాంప్రదాయ కళలను భావితరాలకు అందించే విధంగా. దోస్త్ ఆధ్వర్యంలో నిర్వహించే సంక్రాంతి సంబరాలను జయప్రదం చేయాలని జంపాల కాంప్లెక్స్ నందు బుధవారం బ్రోచర్ను ఆవిష్కరించారు. దోస్త్ ఆధ్వర్యంలో ఈ నెల 12, 13 తేదీల్లో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నారని , అందరూ జయప్రదం చేయాలని బ్రోచరావిష్కరణలో పాల్గొన్న పలువురు కోరారు. సంక్రాంతి సంబరాలు సందర్భంగా తొలిరోజు 12న పాఠశాల విద్యార్థులచే వాలీబాల్, కబడ్డీ క్రికెట్ ,చిత్రలేఖనం. క్విజ్ పోటీలు నిర్వహించనున్నారని 13న భోగి మంటలు కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, హరిదాస కీర్తనలు, మేళతాళాలతో రెండు కిలోమీటర్ల నడక ర్యాలీ, గంగిరెద్దులాటలు తో పాటు మహిళా మణులకు మండల స్థాయిలో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు. నిర్వాహకులు తెలిపారు. మహిళలకు రంగవల్లుల పోటీలు. నిర్వహించి గెలుపొందిన విజేతలకు ప్రథమ ,ద్వితీయ ,తృతీయ నగదు బహుమతులు అందించనున్నట్లు తెలిపారు .సంస్కృతి సాంప్రదాయాల కలలను భావితరాలకు అందించేందుకు దోస్త్ ఆధ్వర్యంలో నిర్వహించే సంక్రాంతి సంబరాలను జయప్రదం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఎంపీడీవో శ్రీనివాసరావు ,ఎమ్మార్వో సునీత, రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు గూడూరు వెంకటరావు కొండపనేని చటర్జీ తో పాటు పలువురు అన్నారు. దుగ్గిరాల జంపాల కాంప్లెక్స్ నందు బ్రోచర్ ఆవిష్కరణలో ముఖ్య అతిథులుగా దుగ్గిరాల తాసిల్దార్ సునీత ,ఎంపీడీవో ఏ .శ్రీనివాసరావు, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు ,ప్రవాస భారతీ యులు జంపాల సుబ్బారావు ,కొండపనేని చటర్జీ , దుగ్గిరాల గ్రామ సెక్రెటరీ కె. వివేకానంద, పసుపు లేటి బాలబాబు, ఉన్నం బాబురావు, గద్దె అన సూయ, వల్లూరు నరసింహారావు, చంటి, గద్దె వాసు, చుందూరు ఉమామహేశ్వరరావు, కే గిరిధర్, ఎద్దు ప్రసాదు, నిమ్మగడ్డ నాని, ఆర్ ఐ త్రివేణి, గణేష్, మృత్యుంజయరావు, దోస్త్ సభ్యులు పాల్గొన్నారు. బ్రోచర్ ఆవిష్కరణ నికి ముఖ్య అతిథి.లు గా హాజరై నతాసిల్దార్ ఐ సునీత ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు చేతులమీదుగా బ్రోచర్ను ఆవిష్కరించారు. తదనంతరం వచ్చిన అతిథులను శాలువాలతో సన్మానించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతూ ,కేకును కట్ చేసి స్వీట్స్ ను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు దోస్త్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మేయర్‌కి శుభాభినందనలు

### జీఎంసీ ఉద్యోగులు, కార్పొరేటర్లు ..



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**
నూతన సంవత్సరం (2025) నగర ప్రజలందరికి అన్నీ శుభాలే జరగాలని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు తెలిపారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, వై.యస్.ఆర్.సి.పి నాయకులు మేయర్ ని సంపత్ నగర్ లోని వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు బొకేలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ కూడా వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా నగర ప్రజలకు నగర పాలక సంస్థ కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది, పారిశుద్ధ కార్మికులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు. 2024 లో కొందరికి ఒడి దుడుకులు ఏర్పడినా 2025 సంవత్సరం నందు అన్ని శుభాలే జరిగి అందరు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, అదనపు కమీషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమీషనర్లు, వై.యస్.ఆర్.సి.పై నాయకులు, కార్యకర్తలు, నగర పాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది మరియు పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన గుండ్లపాడు కూటమి నాయకులు



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :**
నూతన సంవత్సరం సందర్భంగా గుండ్లపాడు గ్రామ టిడిపి యువ నాయకులు తోట వీరాంజనేయులు, మరియు కొందరు కూటమి నాయకులు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకలలో ఆయనకు పుస్తకాలు, పెన్నులు అందజేశారు.

## చీఫ్ విప్ ఆంజనేయులకి శుభాకాంక్షలు తెలిపిన తెలుగు యువత మాజీ అధ్యక్షుడు

**బొల్లాపల్లి మేజర్ న్యూస్**
నూతన సంవత్సర సందర్భంగా వినుకొండ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మనందరి అభిమాన నాయకుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ విప్ వినుకొండ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ని కలిసి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన బొప్పూడి శ్రీనివాస్ బొల్లాపల్లి మండలం మాజీ తెలుగు యువత అధ్యక్షుడు.



### తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు

# జంగాకు పలువురు శుభాకాంక్షలు

**దాచేపల్లి మేజర్ న్యూస్**
దాచేపల్లి మండలం గ్రామాలపాడు గ్రామంలో తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి కి ఆయన నివాసం లో నూతన సంవత్సరం సందర్భంగా పలువురు ఆయనను కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ 2025 వ సంవత్సరం లో పంటలు బాగా పండి రైతులు వ్యాపారాలు బాగా జరిగి వ్యాపారస్తులు ఉద్యోగ రంగాల వారికి వృత్తి వ్యాపారులకు అందరూ వారి



వారి వ్యాపారాలు అన్ని సజావుగా జరిగే సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మన నాయకుడు చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో ఉండి ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి మరింత తోడ్పాటు అందించాలని ఆయన ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి పరుగులు పెట్టాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కుమారుడు పిడుగురాళ్ల జెడ్ పి టి సి జంగా వెంకట కోటయ్య గ్రామ సర్పంచి జంగా సురేష్,ను గురజాల నియోజకవర్గ నాయకులు దాచేపల్లి నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య, మున్సిపల్ కమిషనర్, మండల వ్యవసాయ శాఖ అధికారి పాప కుమారి, సంధ్యారాణి, గామాలపాడు సచివాలయం



సిబ్బంది పంచాయతీ సెక్రెటరీ కృష్ణవేణి, నర్రా పుల్లయ్య, అంబటి శేషగిరిరావు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శేషి రెడ్డి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, పిడుగురాళ్ల మున్సిపల్ చైర్మన్ కొత్త చిన్న సుబ్బారావు, ఆర్యవైశ్య నాయకులు మా శెట్టి బుజ్జి మా శెట్టి పుల్లారావు, కనిగిరి విశ్వనాథం, ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు, ఊటుకూరు శ్రీనివాసరావు, రామరాజు శ్రీనివాసరావు, గామాలపాడు టిడిపి పార్టీ అధ్యక్షులు శంకర శెట్టి జానకిరామయ్య, గురజాల నియోజకవర్గ చిరంజీవి యువత ఉపాధ్యక్షులు బొమ్ము రవి, చలవాది సాంబయ్య ఉప్పు, లంక మల్ల రాయుడు,మండల జనసేన పార్టీ అధ్యక్షులు అంబటి మల్లి, పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆయనను కలిసి దుశాలువ తో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు



## రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శిగా మాసెట్టి సాత్విక్

**దాచేపల్లి, మేజర్ న్యూస్**
దాచేపల్లి పట్టణానికి చెందిన మట్టపల్లి ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్రం చైర్మన్ మా శెట్టి బుజ్జి కుమారుడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘం అదనపు కార్యదర్శి గా మా శెట్టి సాత్విక్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా సాత్విక్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు ఏదైనా సమస్యలు వచ్చిన వారికి వెన్ను తట్టి నిలబడతానని హామీ ఇచ్చారు అంతేకాకుండా గతంలో పలు సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు అని ఆర్యవైశ్య నాయకులు అభినందించారు. అనంతరం ఆర్యవైశ్యులలో కూడా రాజకీయపరంగా ఎదగటానికి యువత అవసరం ఎంతైనా ఉందని ఆర్యవైశ్య నాయకులు అన్నారు.



## ఎమ్మెల్యే షేక్ నజీర్ అహ్మద్ ని మర్యాదపూర్వం కలిసిన ఈస్ట్ డి.ఎస్.పి అబ్దుల్ అజీజ్



**గుంటూరు క్రైమ్, మేజర్ న్యూస్ :**
నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం తూర్పు నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే షేక్ నజీర్ అహ్మద్‌ని గుంటూరు ఈస్ట్ డి.ఎస్.పి అబ్దుల్ అజీజ్, పాత గుంటూరు సిఐ వైవి సోమయ్య, లాలాపేట సిఐ ఏవి శివప్రసాద్, కొత్తపేట సీఐ వీరయ్య లు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.

# ప్రజల సంతోషమే లక్ష్యంగా కూటమి పాలన: చీఫ్ విప్ జీవీ

**వినుకొండ నియోజకవర్గ చీఫ్ విప్ జీవీ నివాసంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు**





**వినుకొండ, మేజర్ న్యూస్:**

కొత్త సంవత్సరంలో రాష్ట్రంలో ప్రతిఒక్కరికీ మేలు జరగాలి, ఆ మంచిని పదిమందితో పంచుకోవాలన్నదే తను దేవుడిని కోరుకునే ఒకేఒక్క విషయమన్నారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు , పట్టాలెక్కిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలతో ఈ ఏడాది మొత్తం సానుకూల వాతవరణంలోనే సాగుతుందని బలంగా నమ్ముతున్నా అన్నారు. వినుకొండలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కేకును కోసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, వివిధ సంఘాల ప్రతినిధులు జీవీని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అర్చకులు వేదమంత్రోచ్చారణతో జీవీ ఆంజనేయులుకు వేదాశీర్వచనం అందించారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నాగశ్రీను రాయల్, నిశ్శంకర శ్రీనివాసరావు, మున్సిపల్ ఛైర్మన్ దస్తగిరి దంపతులు, కమిషనర్ సుభాష్ చంద్రబోస్, పట్టణ, గ్రామీణ సీఐలు శరత్ బాబు, ప్రభాకర్, తదితరులు జీవీని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జీవీ పిలుపు మేరకు ఆయనకు అభినందనలు తెలిపేందుకు వచ్చినవారు పుస్తకాలు, పెన్నులు, నిఘంటువులను అందజేశారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన తెదేపా నాయకులు, కార్యకర్తలతో కలిసి ఫొటోలు దిగి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా 2025 ఆవిష్కరించారు. కొత్త సంవత్సరంలో ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, భోగభాగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# నూతన సంవత్సర వేడుకల సర్వమత ప్రార్థనల్లో శాసనసభ్యులు యరపతినేనిశ్రీనివాసరావు

**యువనాయుకులు యరపతినేని నిఖిల్**



**పిడుగురాళ్ళ, మేజర్ న్యూస్:**

గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల పట్టణంలోని కాకతీయ కళ్యాణ మండపం నందు జరిగిన 2025 నూతన సంవత్సర వేడుకల సందర్భంగా సర్వమత ప్రార్థనల్లో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, యువనాయకులు యరపతినేని నిఖిల్ పాల్గొన్నారు. అనంతరం గురజాల నియోజకవర్గంలోని జనసేన, తెలుగుదేశం, బీజేపీ పార్టీలకు చెందిన వివిధ హెూదాల్లో వున్న కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత, మహిళలు, యరపతినేని ని కలిసి శుభాకాంక్షలు తెలియజేయటం జరిగింది. అనంతరం భారీగా తరలివచ్చిన జనసందోహం మధ్య కార్యకర్తలు ఏర్పాటు చేసిన నూతన సంవత్సరం భారీ కేక్ ను కట్ చేసి గురజాల నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా ఆత్మకూరి వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు



**పెదకాకాని, మేజర్ న్యూస్:-**

పొన్నూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి ఆత్మకూరి వెంకటేశ్వర్లు 70వ, జన్మదినం సందర్భంగా గుంటూరులో పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ సమక్షంలో బుధవారం కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల టిడిపి సీనియర్ నాయకులు లింగంగుంట సాల్మన్ రాజు ( బుజ్జి), మండల టిడిపి అధ్యక్షుడు వలివేటి మురళీకృష్ణ, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొల్లెద్దు సుశీల రావు, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు బురద గుంట వెంకట్రావు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ పట్ల విధేయతగా బలోపేతానికి కృషి చేస్తానని, రాజకీయంగా ఉన్నత పదవులు అధిరోహించాలని మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని కోరారు.

# వర్సిటీలో నూతన సంవత్సర వేడుకలు



**ఏ ఎన్ యు/ పెదకాకాని, మేజర్ న్యూస్:-**

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో 2025 నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా వర్సిటీ ఇన్చార్జి వీసీ ఆచార్య గంగాధరరావు, ఇన్చార్జి రెక్టర్ ఆచార్య కే. రత్న షీలామణి, ఇన్చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలంలు వర్సిటీలోని అధ్యాపకులకు, అధికారులకు, ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వీసీ గంగాధర రావు మాట్లాడుతూ వర్సిటీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరం భాగస్వాములుగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రతి వ్యక్తి అభివృద్ధి చెందాలని వారి అభివృద్ధి తో పాటు విశ్వవిద్యాలయం అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు. విద్యార్థి సేవలకు విశ్వవిద్యాలయం ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, బోధన పరిశోధన రంగాలను బలోపేతం చేసేలా ప్రతి ఒక్కరం కృషి చేయాలని పేర్కొన్నారు. రెక్టార్ ఆచార్య కే. రత్న షీలా మణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. రిజిస్ట్రార్ సింహాచలం మాట్లాడుతూ వర్సిటీలో ప్రతి ఒక్కరు స్నేహపూర్వకంగా మెలగాలని, సోదర భావంతో ఉండాలని కోరారు. ఇంజనీరింగ్ కళాశాల, ఫార్మసీ కళాశాల, ఆర్కిటెక్చర్ కళాశాల అధ్యాపకులు, ఉద్యోగులు, వర్సిటీ అధికారులు, వికాస కార్యవర్గం, దినసరి ఉద్యోగుల సంఘం ఈ సందర్భంగా వర్సిటీ అధికారులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# జంగాకు శుభాకాంక్షలు తెలిపిన జనసేన పార్టీ నాయకులు



**దాచేపల్లి మేజర్ న్యూస్**

దాచేపల్లి మండలం గామాలపాడు గ్రామంలో నూతన సంవత్సరం వేడుకలను తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి నివాసం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు గురజాల నియోజకవర్గ చిరంజీవి యువత ఉపాధ్యక్షులు బొమ్ము రవి జంగాను మర్యాదపూర్వకంగా కలిసి దుశాలువా తో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం ఆ వెంకటేశ్వరుని కరుణాకటాక్షాలు ఆశీస్సులు జంగా కృష్ణమూర్తి పై ఉండి పల్నాడు ప్రాంతానికి మరింత సేవ చేయాలని ఆయనకు శుభాకాంక్షలు తెలియ జేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో లంకేమళ్ళ వెంకటేశ్వర్లు, ఉప్పుకొండలు బొమ్ము వెంకటేష్ చలవాది గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసిన జీయంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు మేజర్ న్యూస్ :**



నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. విజయా నంద్ ని జీయంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలసి అరుదైన మొక్క ను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## సీఎం చంద్రబాబును కలిసిన గుంటూరు జిల్లా ఐపీఎస్, ఐఏఎస్ అధికారులు



**గుంటూరు మేజర్ న్యూస్ :**
నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం ఉండవల్లి లోని ముఖ్యమంత్రి నివాసంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి , జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ , సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ , జీయంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే గల్లా మాధవిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన సిఐలు



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :**
నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం పశ్చిమ నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే గల్లా మాధవిని నగరంపాలెం సి ఐ ఎం నజీర్ బేగ్, పట్టాభిపురం సి ఐ వీరేంద్రబాబు, అరండల్ పేట సి ఐ వీరస్వామి లు మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

### నూతన సంవత్సర శుభాకాంక్షలు

## పట్లవీడు కూటమి నాయకులు

**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :**
పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండల పరిధిలోని పట్లవిడు గ్రామ కూటమి నాయకులు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఏర్పాటుచేసిన నూతన సంవత్సర వేడుకలలో పట్లవీడు కూటమి నాయకులు పాల్గొని ఆయనకు పూలమాలవేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్లవీడు గ్రామానికి చెందిన పలువురు కోటమి నాయకులు పాల్గొన్నారు.



# ఎస్ఆర్ఎం వర్సిటీలో గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్

### రాష్ట్ర ప్రభుత్వ సహకారం కోరిన వర్సిటీ వర్గాలు

### ముఖ్య అతిథిగా సీఎం చంద్రబాబునాయుడు



**మంగళగిరి మేజర్ న్యూస్:**
రాష్ట్రంలో మొట్టమొదటి గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్ ను నిర్వహించడానికి ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ సిద్ధమవుతోంది. ఫిబ్రవరి లేదా మార్చి మాసాల్లో రెండో రోజుల పాటు ప్రతిష్టాత్మకంగా గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్ను నిర్వహించాలని యూనివర్సిటీ నిర్ణయించింది. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, నిల్వ, అప్లికేషన్లలో ఆవిష్కరణలు, సవాళ్లు, మరియు భవిష్యత్తు అవకాశాలపై సమగ్రంగా చర్చించుకునేందుకు వీలుగా సమ్మిట్ను కొనసాగించాలని చూస్తోంది. గ్రీన్ హైడ్రోజన్ టెక్నాలజీలో తాజాగా ఒనగూరిన పురోగతి, సాంకేతికాభివృద్ధి వంటి అంశాలపై నిపుణుల అభిప్రాయాల వెల్లడికి సమ్మిట్ ఉపకరిస్తుందని వర్సిటీ భావిస్తోంది. గ్రీన్ హైడ్రోజనన్ను ఉత్పత్తి చేసే పరిశ్రమలు, అంకుర సంస్థలు, వాటాదారులను ఒకే చోట సమావేశపరిచి గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి లక్ష్యాలను నిర్దేశించుకోవడానికి సైతం సమ్మిట్ దోహదపడుతుందని వర్సిటీ చెబుతోంది. సమ్మిట్ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లకు వర్సిటీ ఇప్పటి నుంచే సమాయత్తమైంది. ఇందులో భాగంగా ఎస్ఆర్ఎం గ్రూప్ రీసెర్చ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆచార్య నారాయణరావు, ఎస్ఆర్ఎం గ్రూప్ చీఫ్ స్ట్రాటజిక్ ఆఫీసర్ జానకి రామన్లు ముఖ్యమంత్రి కార్యాలయానికి వెళ్లి సమ్మిట్ నిర్వహణ గురించి అక్కడి అధికారులతో చర్చించారు. మార్చి 21, 22 తేదీల్లో సమ్మిట్ను నిర్వహించడం బాగుంటుందనీ, మొదటి రోజు ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హాజరై సమ్మిట్ను ప్రారంభించాలని కోరారు. ఇందుకు సీఎంవో అధికార వర్గాలు సూత్రప్రాయంగా అంగీకరించాయి. అయితే మార్చి నెలలో అసెంబ్లీ సమావేశాలు జరిగే వీలున్నందున సమ్మిట్ నిర్వహణ తేదీని కొద్ది రోజుల తర్వాత ఖరారు చేస్తామని సీఎంవో తెలిపింది. ఆ తరువాత ప్రొఫెసర్ నారాయణరావు బృందం ఛీఫ్ సెక్రెటరీ కె విజయానంద్ను కలిసింది. గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్ గురించి సీఎస్తో చర్చించింది. సమ్మిట్ నిర్వహణకు ప్రభుత్వ పరంగా పూర్తి సహకారం అవసరమైని కోరింది. ఇందుకు సీఎస్ విజయానంద్ సమ్మతించారు. ఆ తరువాత పరిశ్రమల కార్యదర్శి యువరాజ్ను కలిసిన ఎస్ఆర్ఎం వర్సిటీ వర్గాలు సమ్మిట్కు ఆహ్వానించాల్సిన పరిశ్రమలు, అంకుర సంస్థలు, విద్యా సంస్థలపై చర్చించారు. సదస్సుకు కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులను సైతం ఆహ్వానించనున్నామని ప్రొఫెసర్ నారాయణరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు గ్రీన్ హైడ్రోజన్పై క్విజ్ పోటీలు నిర్వహించనున్నామని ప్రొఫెసర్ నారాయణరావు తెలిపారు. చీఫ్ మినిస్టర్ కార్యాలయానికి వెళ్లి అధికారులతో చర్చించిన ఎస్ఆర్ఎం బృందంలో ప్రొఫెసర్ పార్థసారథి, తదితరులున్నారు.

## మాచవరం లూథరన్ చర్చిలో నూతన సంవత్సర వేడుకలు

**మాచవరం , మేజర్ న్యూస్**
మాచవరంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలనీలోని క్రీస్తు లూథరన్ చర్చిలో నూతన సంవత్సర వేడుకలు పాస్టర్ రెవరెండ్ వై ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా దైవ సేవకులు పాస్టర్ రెవరెండ్ వై ప్రభాకర్ రావు దైవ సందేశాన్ని అందిస్తూ మనసులో మార్పు రావాలని, దేవునిలో ఎదగాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర కేకును దమ్ము ఇశ్రాయేలు కోటేశ్వరమ్మ డానియల్ కుటుంబం ఏర్పాటు చేశారు. పాస్టర్ వై ప్రభాకర్ రావు , పాస్టమ్మ సోనీ సండే స్కూల్ విద్యార్థుల విద్యార్థులు కట్ చేసి పంచారు. పలు సాంస్కృతిక పోటీలకు గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ప్రతి సంవత్సరం చర్చి, స్త్రీల సమాజం సహకారంతో ఆధ్వర్యంలో వితంతువులకు వృద్ధులకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డెలికేట్



రాగిడి చిన్న సైదులు , తాడిగిరి రాంబాబు , దమ్ము కాంతారావు చిన కృష్ణ రాగిడి కోటి రత్నం మద్దు కోటేశ్వరరావు రాగిడి ప్రకాష్, స రిబాబు శ్యాంబాబువై.సాగర్ సతీష్ దేవా డానియలు చిట్టి రోసీ బాబు స్త్రీలసమాజం యూత్ సండే స్కూల్ విద్యార్థుల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న జనసైనికులు

**మాచర్ల, మేజర్ న్యూస్ :**
పల్నాడు జిల్లా,మాచర్ల పట్టణం నందు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నూతన సంవత్సర వేడుకలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాచర్ల నియోజకవర్గం పరిధిలోని జనసేన నాయకులు జూలకంటి బ్రహ్మానందరెడ్డిని కలిసి పుష్పగుచ్ఛంతో సత్కరించి ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోజనసేన పార్టీ సమన్వయకర్త భూసా రామాంజనేయులు, ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి పులి హరి, వెల్దుర్తి మండల అధ్యక్షులు గంధం మల్లయ్య, కారంపూడి మండల అధ్యక్షులు కృష్ణ బాబు, మాచర్ల నియోజకవర్గ సీనియర్ నాయకులు షేక్ మదీన్, పట్టణ నాయకులు దాసరి వినోద్ కుమార్ సర్దార్, కొమర లాల్ కృష్ణ గౌడ్, షేక్ ఫరూక్, ఎం శ్రీహరి, కటకం నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# సిడిపిఓ అరుణకు శుభాకాంక్షలు



**ఈపూరు మేజర్ న్యూస్ :** అధికారులకు శుభాకాంక్షలు తెలిపేందుకు ఉద్యోగులు నాయకులు బుధవారం ఉత్సాహం చూపారు. వినుకొండ నియోజకవర్గం లోని ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు మాజీ ఎమ్మెల్యేలు మక్కెన మల్లికార్జునరావు, బొల్లా బ్రహ్మనాయుడు లతో పాటు నాయకులను కలిసిన అధికారులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున కార్యస్థలికి చేరుకున్నారు. మండల కేంద్రంలోని ఈపూర్ శిశు సంక్షేమ అధికారి అరుణ ను కలిసేందుకు ఈపూర్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడి సూపర్వైజర్లు లీడర్లు కార్యకర్తలు అధిక సంఖ్యలో చేరుకొని ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో సూపర్వైజర్లు చిన్నమ్మాయి, రాజ్యలక్ష్మి, మస్తాన్ బి, అంగన్వాడీ కార్యకర్తలు వెంకటరమణ, సరోజినీ, రాజేశ్వరి, లక్ష్మి, కుమారి, ఆత్మకుమారి, కార్యాలయ సిబ్బంది బాజి, మనోజ్‌లు ఉన్నారు.

# షెల్టర్ హోమ్ పిల్లలకు దుప్పట్లు, బిస్కెట్లు
# పంపిణీ చేసిన కలెక్టర్





**గుంటూరు, మేజర్ న్యూస్ :** నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం సాయంత్రం స్థానిక పట్టాభిపురం లోని మాతృశ్రీ పిల్లల షెల్టర్ హోమ్ ను జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ తేజ తో కలసి సందర్శించారు. షెల్టర్ హోమ్ లోని పిల్లలకు దుప్పట్లు, బిస్కెట్లు, స్వీట్లు, పండ్లు, పెన్సిల్ మరియు పెన్ కిట్లను పంపిణీ చేసి వారితో ముచ్చటించారు. బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థితికి రావాలని వారికి హితవు పలికారు. అనంతరం అనురాగ్ ఓల్డ్ ఏజ్ హోమ్ అండ్ కేర్ సెంటర్ లోని వృద్దులను కలసి పరామర్శించి వారికి తదుప్పట్లను, దుస్తులను, పండ్లను, స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ షేక్. ఖజావలి, ఆర్డిఓ కే. శ్రీనివాస రావు, గుంటూరు తూర్పు, పశ్చిమ మండలాల తహశీల్దార్లు నగేష్, వెంకటేశ్వర్లు , కో ఆర్డినేటర్ విజయ ప్రసాద్ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందాలు వెల్లివిరియాలి

## గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్





**గుంటూరు, మేజర్ న్యూస్ :** మంగళవారం గుంటూరు తూర్పు నియోజకవర్గం శాసనసభ్యుల వారి కార్యాలయంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు, అధికారులు బుధవారం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే నసీన్ మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్నప్పటికీ ఆరు నెలల క్రితమే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టడం ద్వారా నూతన సంవత్సర వేడుకలు ప్రారంభమయ్యాయని అన్నారు. గత ఆరునెలలుగా అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కనులుగా చేసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ అడుగులు ముందుకు వేస్తున్నారని అన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రకటించడం 2025 వ నూతన సంవత్సరంలో శుభపరిణామమని అన్నారు.


18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777



నేటి దినపత్రిక సూర్య పాత్రికేయ బృందం

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

అక్షరాలను ఆయుధాలుగా మలుస్తూ, నిర్భయంగా, నిర్భీతిగా సమాజంలో జరిగే అవినీతి, అక్రమాలను వెలికితీస్తూ పారదర్శకంగా వార్తలు రాస్తున్న "నేటి దినపత్రిక సూర్య" ఉమ్మడి గుంటూరు జిల్లాలో పనిచేస్తున్న మా ఆర్సీ ఇన్‌చార్జిలు, మండల రిపోర్టర్ల వివరాలు ఈ క్రింద ఇస్తున్నాము.

పి. బాలు (చిన కొండయ్య) – బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు – గుంటూరు జిల్లా ఇన్‌చార్జి – సెల్ : 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) – స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
జి.హిరన్మాయి (కన్నల్) – నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి, జిల్లా క్రైమ్ రిపోర్టర్
శేషగిరి రాజు – మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి – సెల్ : 8341408201
వై.ఏసుబాబు – గురజాల ఆర్సీ ఇన్‌చార్జి – సెల్ : 9701250872
బి.పూర్ణచంద్రరావు – సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి – సెల్ : 9866246951
చెవుల రంగారావు – మెడికల్ రిపోర్టర్, గుంటూరు – సెల్ : 9490544635
యం.కృష్ణ – మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి – సెల్ : 9393309149
వి.రవికుమార్ – తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి – సెల్ : 99083 38200
డి. చైతన్య – వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి – సెల్ : 9381968453
వి.లూథర్ – నరసరావుపేట రిపోర్టర్ – సెల్ : 7799382078
జి.ఏలియా – ముప్పాళ్ళ రిపోర్టర్ – సెల్ : 9392231959
బి.సాంబశివరావు – రాజుపాలెం రిపోర్టర్ – సెల్ : 9949382676
రమేష్ – దుగ్గిరాల రిపోర్టర్ – సెల్ : 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు – పెదకాకాని రిపోర్టర్ – సెల్ : 9948175840
కె.నాగరాజు – రిపోర్టర్, గుంటూరు – సెల్ : 7799881000
డి.రమేష్ – ఈపూరు రిపోర్టర్ – సెల్ : 9110734898
పి.లక్ష్మీనారాయణ – నూజెండ్ల రిపోర్టర్ – సెల్ : 9666474953
ఎస్.కె. రవూఫ్ – శావల్యాపురం రిపోర్టర్ – సెల్ : 7989434737
వి.వెంకట్‌రెడ్డి – బొల్లాపల్లి రిపోర్టర్ – సెల్ : 8019199991
బి.గురవయ్య – వినుకొండ క్రైం రిపోర్టర్ – సెల్ : 9908340426
వి.లక్ష్మీనారాయణ – రెంటచింతల రిపోర్టర్ – సెల్ : 8500079075
పి.వెంకటేశ్వర్లు – దుర్గి రిపోర్టర్ – సెల్ : 8185815858
టి.శ్రీకాంత్ – వెల్దుర్తి రిపోర్టర్ – సెల్ : 9912818723
పి.మణికంఠ – మాచర్లటౌన్ రిపోర్టర్ – సెల్ : 7013169885
ఎస్.డి.మహబూబ్ – మాచర్ల క్రైం రిపోర్టర్ – సెల్ : 9989124898
పి.అమర్ – దాచేపల్లి రిపోర్టర్ – సెల్ : 9985646999
ఎం.కోటేశ్వరరావు – మాచవరం రిపోర్టర్ – సెల్ : 6303775169
డి.మల్లికార్జునరావు – యడ్లపాడు రిపోర్టర్ – సెల్ : 8309237441
రమేష్ – క్రోసూరు రిపోర్టర్ – సెల్ : 9493148828
రాజ్‌కుమార్ – పిడుగురాళ్ళటౌన్ రిపోర్టర్ – సెల్ : 9160218268
షేక్ నాగూర్ – నకరికల్లు రిపోర్టర్ – సెల్ : 98489 26300